# సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

## సురీందర్ కౌర్

## *వర్సెస్*

## పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వము మరియు ఇతరులు

## ఫిబ్రవరి 23, 1996

## (కె. రామస్వామి, జి.బి. పట్టనాయక్, న్యాయమూర్తులు)

**ఎన్నికల చట్టాలు:**

పంజాబు గ్రామ పంచాయతీ ఎన్నికల నియమాలు:

నియమము 14 A – సర్పంచి పదవికి ఎన్నిక – ఎన్నికల బరిలో ఒక్క అభ్యర్థులచే, ఒక అభ్యర్థి నామినేషన్ పత్రము దాఖలు చేయకుండా ఆపివేయబడ్డాడు – పోలీసు వారికి ఫిర్యాదు చేసినప్పటికీ కూడా ఎట్టి చర్య తీసుకొనబడలేదు – ఉన్నత న్యాయస్థానము నందు రిట్ దరఖాస్తు దాఖలు చేయబడి నిలిపివేత ఉత్తరువులు మంజూరు చేయబడినప్పటికి కూడా – రిటర్నింగ్ అధికారికి స్టే ఉత్తర్వులు అందచేయబడినప్పటికి కూడా, ఎన్నికలు నిర్వహించబడి , ఫలితాలు వెలువరించబడినాయి – **తీర్పు:** గత పది హేను సంవత్సరముల నుండి సర్పంచిగా కొనసాగుతున్న అభ్యర్థి , చట్ట విరుద్ధంగా నామినేషన్పత్రాలు దాఖలు చేయబడకుండా నిలిపి వేయబడినాడు కాబట్టి అట్టి ఎన్నిక చెల్లబడదు – ఎన్నిక చేయబడిన వ్యక్తి యొక్క ఎన్నిక కొట్టి వేయబడినది. అయినప్పటికి ఎన్నిక చేయబడిన వ్యక్తి , తిరిగి ఎన్నికలు చేయబడే వరకు కొనసాగించాలి , కానీ అధికారులు – తిరిగి ఎన్నికలను నాలుగు వరములలోగా జరిపించాలి.

**పౌర అప్పీలు నిర్ణాయక పరిధి:** పౌర అప్పీలు నెం. 4393/1996

పంజాబ్ మరియు హరియాణ ఉన్నత న్యాయస్థానము యొక్క C.W.P.No. 263 of 1993 తేదీ 13-09-1993 నందలి ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలు చేయబడినది.

**అప్పిలెంట్ల తరపున :**శ్రీ H.A. రాయ్ చుర

**ప్రతివాదుల తరపున :**శ్రీ G.K. బంశాల్ మరియు సతీష్ నిగ్

ఈ క్రింది తీర్పు ప్రకటించబడింది.

అనుమతి మంజూరు చేయబడింది. న్యాయవాదులను ఆలకించమైనది.

పంజాబ్ మరియు హరియాణ ఉన్నత న్యాయస్థానము సెప్టెంబర్ 13 , 1993 నాడు W.P.No. 863/1993 నందు ప్రకటించిన ఉత్తరువుల నుండి , ఈ అనుమతితో ఈ అప్పీలు మా దృష్టికి తేబడింది. వాస్తవంగా , గత 15 సంవత్సరాలుగా , గురుదాస్పూల్ జిల్లాలోని , దయాళ్ గల్స్ అను గ్రామానికి అప్పిలెంటు సర్పంచిగా ఉన్నారు. సర్పంచ్ పదవి నామినేషన్పత్రాలు దాఖలు చేయుటకు జనవరి 17, 1993 చివరి తేదిగా ఉంది , సర్పంచ్ పదవికి ఎన్నోయిక జనవరి 18 , 1993 నాడు జరుగవలసి ఉంది. ఆమె ఇందు సంబందించిన అన్నీ నిర్లభ్యంతర ధ్రువపత్రాలు మరియు అన్నీ ఇతర ధ్రువపత్రాలను జనవరి 15 , 1993 తీసుకున్నాడు. జనవరి 17 , 1993 నాడు 12.00 గంటల సమయములో తన నామినేషన్పత్రాలను దాఖలు చేయడానికి వెళ్లింది. ఆమె భర్తను పోలీసులు తప్పుడుగా నిర్బంధించినారు. 7 వ ప్రతివాది అయిన తారాసింగ్ తన వద్ద నుండి బలవంతంగా నామినేషన్పత్రాలను గుంజుకొని వెళ్ళి చింపి వేసినాడు అన్నది ఆమె అభియోగము. పోలీసు వారికి ఫిర్యాదు చేసినప్పటికీ, వారు తన యొక్క నిరసరణను పట్టించుకోలేదనియు, తన ఫిర్యాదు పై ఎట్టి చర్య కూడా తీసుకొనలేదు , ఫలితంగా సాయంత్రం 4.30 గంటలకు , సబ్ డివిజినల్ మేజిస్ట్రేటు గారు , ఎవరైతే జీప్పి వాహనములో ఉన్నారు , వారికి ఫిర్యాదు చేయ వలసి వచ్చింది. ఈ విషయాల గురించి లా బుక్ నందు కూడా సమాచారం నమోదు చేయబడింది. కానీ ఎట్టి చర్య తీసుకొనబడలేదు కానీ ఎన్నికలు జనవరి 18 , 1993 నాడు జరుగా వలసి ఉన్నందున , తాను ఉన్నత న్యాయస్థానము నందు రిట్ పిటీషన్ దాఖలు చేయ వలసి వచ్చింది. వాస్తవంగా సాయంత్రమ 2 గంటలకు తాత్కాలిక నిలిపివేత ఉత్తర్వులు మంజూరు చేయబడి , అదే రోజున సాయంత్రము 3.00 గంటలకు తంతి ద్వారా అందచేయబడ్డాయి. ఇచ్చట న్యాయవారిచే /అట్టి ఉత్తరువులను 3.50 గంటలకు అంచేయబడి అవి వారి చేత స్వీకరింప బడిన విషయాన్ని మనము గమనించవచ్చు. ఓయిట్లు వేసే ప్రక్రియ 4.00 గంటలకు ముగించబడింది. ఉన్నత్తు న్యాయస్థానము 3.00 గంటలకు నిలుపుటకు ఉత్తరువులు జారీ చేసిందని తెలిసి కూడా , ఓట్లు వేసే ప్రక్రియ 4.00 గంటలకు ముగించబడింది. ఇట్టి పరిస్థులలో రిటర్నింగ్ అధికారి తన కార్యక్రమాన్ని నిలిపి వేసి ఉన్నత న్యాయస్థానము యొక్క తదుపరి ఉత్తరువుల కొరకు ఎదురు చూడాల్సి వుండెను . కానీ , దురదృష్టవశాత్తు , ఉత్తర్వుల కొరకు ఎదురుచూచుటకు బదులుగా, అతను తొందరపడి అసహనంగా 7 వ ప్రతివాది సర్పంచి పదవికి ఎన్నిక కాబడినట్టు ప్రకటించినాడు.

అప్పిలెంటు సర్పంచి పదవికి పోటీ చేయుటకు నామినేషన్పత్రాలు దాఖలు చేయలేదని ఖండించినప్పటికి కూడా, ప్రతివాదుల యొక్క వాదన , తాను నామినేషన్పత్రాల దాఖల చేయలేదనుట నమ్మ సఖ్యంగా లేదు. ఆమె సమయమునకు ముందే , నామినేషన్పత్రాలు , ముందే దాఖలు చేయుటకు అన్నీ చర్యలు తీసుకున్నది. ఆమె ఇప్పటికే 15 సంవత్సరాలుగా సర్పంచిగా పదవి బాధ్యతలు నిర్వర్తిస్తున్నది. ఈ పరిస్థితులలో ఎన్నికలలో పోటీ చేయాలనే సదుద్దేశ్యముతో సాధరణంగా అందుకు కావలసిన అన్నీ పత్రాలను సేకరించి , ఈ అనుకోని సంఘటన లేనట్లయితే , తన నామినేషన్పత్రాలను దాఖలు చేసి ఉండేది. 7 వ ప్రతివాది తన నామినేషన్పత్రాలను తన నుండి బలవంతంగా ఎత్తుకొని పోయి చించి వేయుట వలన, మరియు తన యొక్క భర్త అప్పటికే పోలీసుల నిర్బంధములో ఉన్నదన్నది తన వాదన. తాను అట్టి చర్చలను నిలువరించలేని పరిస్థితులలోఉన్నది. తాను నామినేషన్పత్రాలను దాఖలు చేయుటకు లేకుండా నిరోదించబడినది అన్న విషయము స్పష్టము అవుతున్నది. ఇట్టి పరిస్తుతులలో తాను అధికారులను సంప్రదించక తప్పలేదన్నది తన వాదన. ఎప్పుడైతే తనకు ఎలాంటి ఉపశమనం లభించలేదో , ఎన్ని ఆరోపణాలలో తాను ఉన్నత న్యాయస్థానాన్ని సంప్రదించింది. ఈ పరిస్తుతులలో, ఈ ఎన్నికలు జరిగిన తీరు చట్ట బద్ధమైనదని కాదన్నది మా యొక్క అభిప్రాయము.

గౌరవనీయ ప్రతివాదుల యొక్క న్యాయవాది పంజాబ్ గ్రామ పంచాయితీ ఎన్నికల నియమావళియందు, 14 వ నియమాన్ని మా దృష్టికి తెచ్చే దాని పై ఆధారపడాలని ప్రయత్నించినప్పటికి, ఈ కేసు యొక్క నిజ నిజాలు అట్టే నియమములోని సూచింప బడిన ఏ ఆధారానికి వర్తించవని మా యొక్క ఆలోచన. అదే సమయము నందు వేరుగా తన ఎన్నికల దరఖాస్తు కూడా వేయజాలదు. ఏమైనప్పటికి , పైన వివరించిన పరిస్థితుల దృష్ట్యా ఇది చట్ట వ్యతిరేకంగా , అప్పిలెంటును ఎన్నిక యందు పోటీ చేయకుండా నిరోదించినట్లుగా కనబడుతున్నది , కావున సర్పంచి పదవికి జరిగిన ఎన్నిక చట్ట ఉల్లంఘన ప్రకారము జరిగింది. కాబట్టి 7 వ ప్రతివాది యొక్క సర్పంచి పదవికి ఎన్నిక కొట్టివేయబడినది. అయినప్పటికి తిరిగి ఎన్నికలు జరిగే వరకు అతను సర్పంచిగా కొనసాగవచ్చుఈ ఉత్తరము చేరిన వారములోగా , నియమ నిబంధనల ప్రకారము తిరిగి ఎన్నికలు జరుప వలసినదిగా అధికారులను ఆదేశించడమైనది.

అప్పీలు అనుమతించబడి , అదే విధంగా రిట్ ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. ఖర్చులు అనుమతించబడలేదు.

అప్పీలు అనుమతించబడింది.

---